


RNI No. APTEL/2004/12176

# వార్తాప్రభ

సమగ్ర వార్తా దినపత్రిక

epaper : https://varthaprabha.com

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 111 | ది.29-6-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,జూన్ 28 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఖండించారు. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని.. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరని ఏపీ సీఎం స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సీఎం చంద్రబాబు సంఘీభావం ప్రకటించారు.

## ఆగస్ట్ 15 నుంచే మహిళలకు
# ఉచిత బస్సు పథకం అమలు

● ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ● అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, జూన్ 28 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి :** రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం :** 'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,045 బస్సులు అవసరం :** కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా :** రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు :** ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే :** మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## ప్రపంచ వేదికపై పోటీకి సిద్ధంగా మన ఎంఎస్ఎంఈలు - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

● తిరుపతిలో 101 వ్యాపార ఒప్పందాలు
● గ్లోబల్ మార్కెట్ల దిశగా ఏపీ ఎంఎస్ఎంఈల ప్రయాణం



**తిరుపతి,జూన్ 28 (వార్తాప్రభ) :** తిరుపతిలో ముగిసిన అంతర్జాతీయ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్ ఆలంబనగా రాష్ట్ర ఎంఎస్ఎంఈలకు గ్లోబల్ మార్కెట్లలో వ్యాపార అవకాశాలకు మార్గం సుగమం అయ్యింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ బిజినెస్ మీట్‌లో 101 వ్యాపార ఒప్పందాలు జరిగటం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇందులో 40 మంది తొలిసారి ఎగుమతి దారులు, 38 మంది మహిళా పారిశ్రామికవేత్తలు భాగస్వాములవ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలు ఇప్పుడు కేవలం దేశీయ మార్కెట్లకే పరిమితం కావడం లేదని, ప్రపంచ వేదికపై పోటీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఈ రంగాన్ని గ్లోబల్ లెవల్‌కి తీసుకెళ్లేందుకు అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఈ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్‌ను ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ తో కలిసి నిర్వహించింది. ఇందులో రాష్ట్రంలోని 350కి పైగా ఎంఎస్ఎంఈలు పాల్గొనగా, అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, జీసీసీ దేశాలు, ఆఫ్రికా, ఆగ్నేయాసియాలోని 30 అంతర్జాతీయ కొనుగోలు దారులు హాజరయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలు, గ్లోబల్ మార్కెట్ అంచనాలు, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించడంతో పాటు, విదేశీ వ్యాపార భాగస్వాములతో నేరుగా సంప్రదించే అవకాశాన్ని ఈ కార్యక్రమం ఎంఎస్ఎంఈలకు కల్పించింది. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి కొనుగోలు దారుల ప్రశంసలు పొందారు. ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, సీఈఓ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ, ఇలాంటి వేదికలు చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. వీడ్కోలు సమావేశంలో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్ బాబు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఉన్నికృష్ణన్‌లు పాల్గొని నాణ్యత సర్టిఫికేషన్లు, నిలకడైన ఆవిష్కరణలు, గ్లోబల్ ప్రిపేర్‌నెస్ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ మీట్ రాష్ట్ర ఎంఎస్ఎంఈలను ప్రపంచ వ్యాపార రంగంలో మరింతగా బలోపేతం చేయడంలో కీలకంగా నిలిచిందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన ప్రదర్శన




**విజయవాడ పశ్చిమ,జూన్ 28 (వార్తాప్రభ) :** మహా న్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తూ శనివారం సాయంత్రం విద్యాధరపురంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ విషయం లో మహన్యూస్ ఆఫీస్ పై డి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండించారు. నిజాన్ని నిర్భయంగా చూపిస్తే ఇలా దాడులు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో జర్నలిస్టులకు, మీడియా ఆఫీసులకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహా న్యూస్ ఎండి వంశీ కి ప్రభుత్వం వెంటనే భద్రత కల్పించాలని అన్నారు. ఇలాంటి రౌడీ మూకలకు తగిన శిక్ష పడే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. జరిగిన ఘటనపై పూర్తి బాధ్యత కేటీఆర్, టిఆర్ఎస్ పార్టీ వహించాలన్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు.

## సముద్రపు కరకట్ట దాటి చొచ్చుకు వస్తున్న ఉప్పు నీరు



**కోడూరు,జూన్ 28 (వార్తాప్రభ) :** కోడూరు మండలం దిగువ ప్రాంతమైన బసవవానిపాలెం, ఊటగుండం, పాలకాయ తిప్ప గ్రామాల వద్ద సముద్రపు కరకట్ట దాటి ఉప్పు నీరు చోర్చుకు వస్తుంది. సముద్రపు కరకట్టకు ఉన్న అవుట్ పాల్స్ స్లూయిస్ లకు గెట్లు లేకపోవుట కారణంగా సముద్రపు పోట్లకు ఉప్పునీరు కరకట్ట దాటి సాగు భూములను ముంచేస్తుంది. గతంలో కన్నా ఈ సంవత్సరం వస్తున్న అధిక పోట్లు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా సముద్రపు ఉప్పు నీటి కారణంగా పంటలు పండక పోవటంతో జీవనోపాధి కష్టమవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగువ ప్రాంత రైతుల సమస్యను గుర్తించి వెంటనే అవుట్ పాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుచున్నారు

# పి.జి.ఆర్. ఫ్లైఓవర్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ అతీరథమహారథులు, శ్రేణులు





**శేరిలింగంపల్లి,జూన్ 28 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,కొండాపూర్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు నిర్మించిన పి.జనార్ధన్ రెడ్డి పీజేఆర్ ఫ్లైఓవర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హాఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్,చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు,స్థానిక నివాసితులు, విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,స్థానిక కార్పొరేటర్లు,శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్,డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి,ప్రజాప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకూడదు...
# స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం

● డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు పెంచాలి
● ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఫోకస్ పెట్టండి
● పాల్టీ వేస్ట్ పాలసీని తీసుకురండి
● లెగసీ వేస్ట్ కన్పించకూడదు
● మున్సిపల్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జూన్ 28 (వార్తాప్రభ) :** మున్సిపాల్టీలు, కార్పోరేషన్లల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ శాఖపై చంద్రబాబు సమీక్షించారు. మున్సిపల్ శాఖ పనితీరు, మున్సిపల్ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రగతి, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు, మున్సిపాల్టీలు, కార్పోరేషన్లల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెప్మా పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు వంటి అంశాలపై చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కొన్ని సూచనలు చేశారు. "వర్షాకాలం వస్తోంది. దోమలు పెరుగుతాయి.. డ్రైనేజీలు పొంగి పొర్లకుండా చూసుకోండి. నీరు కలుషితం కాకూడదు.. స్వచ్ఛమైన తాగు నీరు అనేది ప్రజలకు అందివ్వాలి. అంటు వ్యాధులు ప్రబలకూడదు. దోమల వల్లే వ్యాధులు వస్తాయి. దీన్ని నివారించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.. కొన్ని ప్రాంతాల్లో పొల్టీవేస్ట్ వల్ల పరిసరాలు అపరిశుభ్రమవుతున్నాయి. పౌల్ట్రీ వేస్టును ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా.. ఓ పద్ధతి ప్రకారం జరిగేలా చూడాలి. పౌల్ట్రీ వేస్ట్ కోసం ప్రత్యేకంగా పాలసీని తీసుకురండి. దీనికి అవసరమైతే సర్క్యులర్ ఎకానమీని కూడా అనుసంధానం చేసుకోవచ్చేమో పరిశీలించండి." అని సూచించారు.

**డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి..** "డ్వాక్రా సంఘాల ద్వారా మహిళాభివృద్ధి జరుగుతుంది. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. వారు చేసే ఉత్పత్తులు నాణ్యతగా ఉండేలా చూడాలి. దీనికి అవసరమైన నైపుణ్య శిక్షణను డ్వాక్రా మహిళలకు నిరంతరం ఇవ్వాలి. ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల డ్వాక్రా మహిళల ఆదాయం పెరగాలి. వారి జీవన ప్రమాణాలు పెరగాలి. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మెప్మా అధికారులు పని చేయాలి. ఈ-కామర్స్ వంటి ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ ల ద్వారా డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలి. మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రజలకు సేవలు అందించడంతో పాటు.. మనం ఆయా మున్సిపాల్టీలకు ఎంత మేర ఖర్చు పెడుతున్నామనే విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలి. మున్సిపాల్టీల్లో రోడ్లను పూర్తి స్థాయిలో వేయాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రోడ్లపై చెత్త కన్పించకూడదు..** "కాలుష్యం బారిన పడి ప్రజలు ఆరోగ్యం దెబ్బతినకూడదు. నగరాలు, పట్టణాల్లో పొల్యూషన్ అనేది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్బన్ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ పెరగాలి. డస్ట్ పొల్యూషన్ అనేదే ఉండకూడదు. స్వీపింగ్ మిషన్లతో ఎప్పటికప్పుడు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి. మున్సిపాల్టీలు.. కార్పోరేషన్లల్లో స్ట్రీట్ లైటింగ్ కోసం సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలి. దీని కోసం ఎలాంటి విధానాలు అవలంభించాలో ఆలోచించి.. ఆ మేరకు చర్యలు తీసుకోండి. అలాగే విద్యుత్ పొదుపు మీదా దృష్టి సారించండి. అన్నక్యాంటీన్లల్లో నాణ్యత ఎంత మాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. దీన్ని అమలు చేస్తున్నాం. ఎవరైనా విరాళాలివ్వడానికి ముందుకు వస్తే స్వీకరించండి." అని సీఎం సూచించారు.

**ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యను పరిష్కరించండి..** "మున్సిపల్ శాఖ పరిధిలోని ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి. గత ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానాన్ని అస్తవ్యస్తం చేసేసింది. ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడంతో పాటు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. అర్బన్ హౌసింగ్ విభాగాన్ని గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. గత ప్రభుత్వంలో అర్బన్ హౌసింగ్ లబ్దిదారులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు.. రకరకాల సమస్యలున్నాయి. త్వరలోనే దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తాం. ఎస్టీపీ ప్లాంట్ల ద్వారా నీటి శుద్ధి చేసే అంశంపై మరింతగా ఫోకస్ పెట్టి.. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. లెగసీ వేస్ట్ అనేది మున్సిపాల్టీలకు.. ప్రజలకు భారంగా మారింది. లెగసీ వేస్ట్ కన్పించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు.. భవిష్యత్తులో చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకోవాలి." అని చంద్రబాబు ఆదేశించారు.

**కేంద్రం నుంచి వీలైనన్ని నిధులు తేవాలి..** "మున్సిపల్ శాఖ పరిధిలో కేంద్ర ప్రాజెక్టులు ఏమున్నాయో చూసుకుని.. వాటికి మరిన్ని నిధులు ఏ విధంగా తీసుకురావాలనే అంశంపై దృష్టి సారించండి. ఈ మేరకు ఏమైనా బిల్లులు పెండింగ్ ఉన్నా.. యూసీల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నా.. వాటిని ఆర్థిక శాఖతో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలి. ఆర్థిక శాఖ కూడా ఈ విషయంలో మున్సిపల్ శాఖకు సహకరించాలి. గత ప్రభుత్వం వివిధ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రానికి చాలా నిధులు రాలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి తలెత్తకూడదు. ఇప్పుడు ఏఐఐబీ నుంచి వచ్చిన రూ. 5800 కోట్లు, స్వచ్ఛ భారత్ కింద వచ్చిన రూ. 3000 కోట్ల పనులను వేగంగా జరిపించేలా చర్యలు తీసుకోవాలి.

# ప్రగతి పథంలో శ్రీ బ్యాంకు

**కాకినాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** శ్రీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రగతి పథం లో పయనిస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన ప్రగతి సాధించిందని బ్యాంకు చైర్మన్ సి. హెచ్. ఎస్. ఎస్. ఆర్. కె. చౌదరి తెలిపారు. స్థానిక జవహర్ వీధిలో గల బ్యాంకు కార్యాలయంలో జూన్ 28 స్థిరవారం బ్యాంకు చైర్మన్ సి. హెచ్. ఎస్. ఎస్. ఆర్. కె. చౌదరి అధ్యక్షతన మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై. ఎల్. చౌదరి బ్యాంకు ప్రగతిని వివరించారు . గత ఆర్థిక సంవత్సరం రూ. 41 లక్షలు లాభం ఆర్జించిందన్నారు. శ్రీ బ్యాంకు రు కోటి ఇరువది రెండు లక్షల షేరు ధనం తో, రూ. 17 కోట్ల రుణాలతో, 42 కోట్ల వ్యాపారం చేసింది అన్నారు. రూ .2.38 కోట్ల సొంత నిధులు కలిగి, రూ. 5.11 కోట్లు రిజర్వు బ్యాంకు వారి ఆదేశానుసారం ప్రభుత్వ బాండ్లులో పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. బ్యాంకు స్థాపించిన మొదటి ఏడాది నుండి లాభాలు ఆర్జిస్తూ 25 సంవత్సరాలుగా నూటికి నూరు శాతం అప్పులు వసూలు చేస్తూ నికర నిరర్ధక ఆస్తులు సున్నా శాతం సాధించింది అన్నారు (N.P A 0%) ప్రతి ఏడాది వలె ఈ సంవత్సరం "ఏ " గ్రేడు ను సాధించిందన్నారు. ఈ ఏడాది 12% డివిడెండ్ ప్రకటించేందుకు మహాజన సభ ఆమోదం తెలిపిందన్నారు. బ్యాంకును ప్రగతి పథంలో నడిపిస్తున్న యాజమాన్యాన్ని ఖాతాదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ నల్లం వెంకట రమణ, డైరెక్టర్లు మెర్ల జయశంకర్, చంద్రు జానకి రామ్ ప్రసాద్, సురేష్ కుమార్ శర్మ, వినోద్ కుమార్ అగర్వాల్, వీరన్న చౌదరి, బళ్ల వీరాంజనేయులు, జ .బి .ఎమ్ . తాయారు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు .

# జులై 5న జాతీయ లోక్‌అదాలత్

## -కక్షిదారులకు అవసరమైన ఏర్పాట్లు



**నందిగామ,జూన్ 28 (వార్తాప్రభ)** : రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాల మేరకు జులై 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి 16వ అదనపు న్యాయమూర్తి పి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నాడు జిల్లా కోర్టు కార్యాలయంనందు జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నందిగామ కోర్టులో జులై 5 లోక్‌అదాలత్ జరుగు తుందనీ న్యాయమూర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో కక్షిదారులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాజీపడదగిన క్రిమినల్, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లెయిమ్లు, అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు తమ న్యాయవాదులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందిగామ కోర్టు నుండి 16 వ అదనపు జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సివిల్ జడ్జ్ వి. సత్య లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

# పెదనందిపాడు విద్యాభివృద్ధి సంస్థ కు రూ. మూడు లక్షల విరాళం

● బయో ఫోర్ ఫౌండేషన్ ఉదారత




**గుంటూరు,జూన్ 28 (వార్తాప్రభ)** : పెదనందిపాడులో 57 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన పి ఏ ఎస్ కళాశాల, నంది స్కూల్ అభివృద్ధికి బయో ఫోర్ ఫౌండేషన్ రూ. మూడు లక్షల విరాళం అందజేసింది. సంస్థ ప్రతినిధులు డాక్టర్ రంగిశెట్టి జగదీష్ బాబు, డాక్టర్ పుల్ల గొర్ల మాణిక్య రెడ్డి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సంస్థ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు కాళహస్తి తెలిపారు. ప్రతి ఏటా మెరుగైన ఫలితాలను సాధిస్తూ ఈ సంస్థ మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు మేలు చేయాలనే దృక్పథంతో ఈ విరాళాన్ని సంస్థ ప్రతినిధులు జగదీష్ బాబు, మాణిక్య రెడ్డి అందజేసినట్లు కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ ప్రకటించారు. కళాశాలలో దాతల విరాళంతో ఇప్పటికే అనేక మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు అధ్యక్షుడు కాళహస్తి వివరించారు. ఈ సంస్థ యొక్క మెరుగైన పర్యవేక్షణ, చిత్తశుద్ధితో పనిచేసే ఉపాధ్యాయుల వలన ఈ ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన అన్నారు.. బయో ఫోర్ ఫౌండేషన్ కోవిడ్ సమయంలో కళాశాల, నంది పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులకు మందులు, కిట్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు సత్యనారాయణ తెలిపారు. పెదనందిపాడు పరిసర ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి బయో ఫోర్ ఫౌండేషన్ అందించిన సహకారానికి అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు చెప్పారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి, విద్యారంగంలో వస్తున్న మెరుగైన ఫలితాలను పరిశీలించిన బయో ఫోర్ సంస్థ తొమ్మిది సంవత్సరాల నుంచి నిధులు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

# ముగ్గురు అంతర జిల్లా దొంగల ముఠా అరెస్టు

## -రూ.65 లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం.



**కాకినాడ,జూన్ 28 (వార్తాప్రభ)** : రాత్రి పూట ఇంటి చోరీలు చేస్తూ, పలు కేసులలో నిందితులుగా ఉండి, తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రూ.65లక్షల విలువ గల చోరి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడించారు. నేరస్తుల వద్ద నుండి 5 జిల్లాలకు చెందిన 19 చోరి కేసులలో రూ.65 లక్షల విలువ గల 582 గ్రాములు బంగారు ఆభరణాలు, 12.5 కేజీల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు ముద్దయిలను పట్టుకోవడంలో చోరి సొత్తు రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరచిన కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్, కరప ఎస్సై టి.సునీత సిబ్బందిని జిల్లా ఎస్పీ. బిందు మాధవ్ అదనపు జిల్లా ఎస్పీ ఎంజెవి భాస్కర్ రావు లు ప్రత్యేకంగా అభినందించినారు కాకినాడ ముద్దాయిల పేర్లు:- బొగడ శ్రీను బట్టి శ్రీను(42) గ్రామం, కడియం మండలం, ప్రస్తుతం పంచాయతీ వీధి, జి.వేమవరం,తాళ్ళరేవు మండలం. 2.పాశి శేఖర్(23)కుతుకులూరు గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా. 3.పోతంశెట్టి సూర్య భాస్కర రెడ్డి(24) కుతుకులూరు గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం తణుకు గ్రామం,మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

# అంపాపురం మాణిక్యాలమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సారె సమర్పణ



**హనుమాన్ జంక్షన్, జూన్ 28 (వార్తాప్రభ)** : పవిత్రమైన ఆషాఢమాసం సందర్భంగా బాపులపాడు మండలం అంపాపురంలో కొలువైన శ్రీ మాణిక్యాలమ్మ అమ్మవారిని గ్రామ మహిళలు పవిత్ర సారె ను సమర్పించారు. ఉదయం నుంచి గ్రామ ముఖ ద్వారం వద్ద మహిళలంతా కలిసి ఊరేగింపు గా అమ్మవారి గుడి కి వెళ్లారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాణిక్యాలమ్మ అమ్మవారికి పుట్టింటి ఆడపడుచుకి ఎంతో ఘనంగా సమర్పించే విధంగా చిర , జాకెట్టు, గాజులు పసుపు కుంకుమ, పువ్వులు స్వీట్లు,పండ్లు పలు రకాల వస్తువులు కలిసిన సారెను సమర్పించారు. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి అత్కూరు కనకదుర్గమ్మ అమ్మవారికి సారె సమర్పించేందుకు బయలుదేరారు. ఆషాఢమాసం అమ్మవారిని ఆరాధించడం వల్లన భక్తులకు, గ్రామానికి మేలు జరుగుతుంది అని అంపాపురం మహిళలు ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంపాపురం గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## -మంత్రి కొలుసు పార్థసారథికి జర్నలిస్టుసంఘాలు వినతి





**విశాఖపట్నం,జూన్ 28 (వార్తాప్రభ)** : రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల బృందం సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. విశాఖపట్నం నగరంలోని రామనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయనను కలిసి సమస్యలపై చర్చించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులకు నాలుగు సెంట్లు చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా 58 ఏళ్ళు దాటిన జర్నలిస్టులకు పదివేల పెన్షన్ సదుపాయం కల్పించాలని,అక్రిడేషన్లు సత్వరమే జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిలిపివేసిన ప్రమాద బీమా సౌకర్యాన్ని 10 లక్షలకు పెంచి అమలు చేయాలని, జర్నలిస్టులపై దాడుల నివారణకు నివారణ కమిటీలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు 5లక్షల పరిహారం జీవోను అమలు చేయాలని ఆయనకు కోరారు. ఎంప్యానల్డ్ దిన పత్రికలతో పాటు నాన్ ఎంప్యానల్డ్ దిన పత్రికలు, పిరియాడికల్స్ తగినన్ని ప్రభుత్వ ప్రకటనలు విడుదల చేసి చేయూతనివ్వాలన్నారు. దీనిపై స్పందించిన పార్థసారథి జర్నలిస్టుల సమస్యలను పరిశీలిస్తున్నామని తెలిపారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్యనారాయణ,ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామచంద్రరావు,ఉపాధ్యక్షుడు కె. చంద్రమోహన్, కొయిలాడ పరుశు రాం,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చందు యాదవ్,జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం.కీర్తనరావు, శ్రీహరి, నాయుడు,పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు.

# భారత సాహిత్య రాయబారి ఆచార్య యార్లగడ్డకు మిచిగాన్ గవర్నర్ ప్రశంస



**మిచిగాన్, జూన్ 28 (వార్తాప్రభ)** : ప్రముఖ హిందీ, తెలుగు సాహితీవేత్త, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు మిచిగాన్ గవర్నర్ గౌరవ గ్రెట్చెన్ విట్మర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. యార్లగడ్డ అమెరికా పర్యటన సందర్భంగా గవర్నర్ ప్రత్యేకంగా లేఖ రాసి, భారతీయ భాషల అభివృద్ధికి, సాంస్కృతిక బంధాల బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. "మీరు భారతదేశం, అమెరికా మధ్య సాంస్కృతిక వారసత్వానికి మార్గం వేశారన్నారు. సాహిత్య, విద్యా సేవలు అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు ప్రేరణగా నిలుస్తున్నాయి," అని గవర్నర్ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీ ఆచార్యులుగా, ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ ఛైర్మన్‌గా, విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడిగా, భారత ప్రభుత్వ హిందీ సలహా మండలిలో సభ్యుడిగా యార్లగడ్డ నిర్వహించిన కీలక పాత్రలను గవర్నర్ గుర్తుచేశారు. "మీ సాహిత్య సేవలు, ముఖ్యంగా హిందీ, తెలుగు భాషల సౌందర్యాన్ని భావితరాలకు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి," అని గవర్నర్ యార్లగడ్డ నుఅభినందించారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సుదీర్ఘ కాలంగా భాష, సాహిత్యం, సాంస్కృతిక పరస్పర సంబంధాల కోసం కృషి చేస్తూ భారతీయ మేధస్సును ప్రపంచానికి పరిచయం చేస్తూ వస్తున్నారు. ఆయన విశ్వవ్యాప్త సాహిత్య చర్చలకు వేదిక కల్పిస్తూ, భాషల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి గౌరవాన్ని పెంపొందించిన యార్లగడ్డకు వచ్చిన ఈ గౌరవం తెలుగువారందరికీ గర్వకారణమని పలువురు సాహితీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు.

# మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



**తిరువూరు,జూన్ 28 (వార్తాప్రభ)** : తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో తిరువూరు మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు గారి 104వ జయంతిని ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించి నివాళులర్పించడం జరిగినది. ఈ సమావేశంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా ఏ కాకుండా కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను విజయవంతంగా నిర్వహించినారని మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా నడిపినారని మన్మోహన్ సింగ్ గారిని ఆర్థిక మంత్రిగా చేసి ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినారని ఆయన తెచ్చిన సరళీకరణ ఆర్థిక విధానాలే ఈనాటికీ కూడా దేశానికి దిక్సూచి అని బహుభాషా కోవిదుడని రాజకీయ దురంధరుడు అని అపర చాణిక్యుడు అని కొనియాడుతూ, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్త కూడా ఇందిరా,రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, అడుగుజాడల్లో నడిచి,ఈ రాష్ట్రంలో, అదే విధంగా దేశంలో మన వంతుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం ద్వారా రాహుల్ గాంధీని ప్రధాని చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు కోరినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు జీవన బాబు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గంజా కృష్ణమోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ కట్టమూరు నాగేశ్వరరావు ఇచ్చాడ జగన్నాథరావు రామ్ శెట్టి శ్రీనివాసరావు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రాల హరిబాబు, వేములపల్లి అనురాధ, గంధం శ్రీనివాసరావు, రాజీవ్ భవన్ ఇంచార్జ్ చిన్నంశెట్టి నాగేశ్వరరావు, చావల రంగా, ఇమ్మనేని శ్రీనివాసరావు, కుంచం చంద్రం, కుంచం దినేష్ తదితరులు పాల్గొనినారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసమే సీపీఐ అంతిమ లక్ష్యం

● ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ అమలు లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

● రాజాం నియోజక వర్గం మహాసభలలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ




**రాజాం,జూన్ 28 (వార్తాప్రభ)** : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజాం నియోజక వర్గం మహాసభలు స్థానిక కళా సాగరంనందు నిర్వహించుకోవడం జరిగింది ముందు గా సీపీఐ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు కనకరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం సమావేశం ప్రతినిధుల సభ నియోజక వర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ అధ్యక్షతన జరిగింది ఈ సమవేశం కు ముఖ్య అతిథిగా ఒమ్మి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజల సంరక్షణను భారత ప్రతిష్టతను అమెరికా సామ్రాజ్యవాద దేశ గుప్పెట్లో మన పరువును పణంగా పెట్టి ఆపరేషన్ సింధూర్ అర్థాంతరంగా ఆపివేసి అటవీ సంపదను నమ్ముకుని కొండప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల పైన మారణకాండ జరపడం ముమ్మాటికి అత్యంత హేయమైన చర్యనే చెప్పారు. అలాగే మావోయిస్టు అంతమే ధ్యేయంగా పోతున్నటువంటి కేంద్ర ప్రభుత్వం పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, తారా స్థాయికి పడిపోయిన దేశ జిడిపిని పక్కన పెట్టేసి మళ్లీ అధికారం రావడానికి ప్రజల్ని మరో మభ్య పెట్టడానికి వ్యూహాత్మంగా ఉందని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెప్తారని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, ఇచ్చిన హామీలు మరిచిపోయి యోగా ఆంధ్రా పేరుతో ప్రజా ధనం నిర్వీర్యం పొగడ్తలతో ముంచేత్తుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలపరిచే ధ్యేయంగా ప్రజా సమస్యల మర్చిపోయి సమావేశాలు జరుపుకుంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనంద్ రావు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో కొత్త పరిశ్రమలు ఏవి రాకపోగా రెండు పరిశ్రమలు మూతపడ్డాయని ఇప్పటికే నిరుద్యోగం, పోరుగు రాష్ట్రాల వలసలతో ఆకలితో అలమటిస్తున్నటువంటి జనాన్ని మర్చిపోయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో సమస్యలు పరిష్కరించడానికి విభిన్నమైన పద్ధతుల్లో పోరాటాలు జరపడానికి వచ్చేనెల జూలై 26, 27 బొబ్బిలిలో సిపిఐ 14వ జిల్లా మహాసభలో జరపడానికి బొబ్బిలి వేదిక కాబోతో ఉందని ఎంతో ప్రతిష్టాత్మకతతో కూడుకున్నటువంటి మహాసభలకు జిల్లాలో ఉన్న సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జరగబోతున్న ఈ మహాసభల్లో జిల్లా ప్రజలు, జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. నాగభూషణం, నియోజవర్గ సహాయ కార్యదర్శి కృష్ణ, సిపిఐ నాయకులు గంగారాం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ బహూకరణ



**పోడూరు,జూన్ 28 (వార్తాప్రభ)** : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (నెం.2) రావిపాడు విద్యార్థులకు శనివారం ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పెచ్చెట్టి చలపతి రావు విద్యార్థులకు నోట్ బుక్స్ ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.యం ఉండపల్లి బాలాజీ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం ఉందని, గత 20 సంవత్సరాల నుంచి ఈ పాఠశాల విద్యార్థులకు నోట్స్ లను ఉచితంగా పంపిణీ చేస్తున్న దాత పెచ్చెట్టి చలపతి రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి పెన్మత్స రామ భద్ర రాజు, గ్రామ పెద్ద పెన్మత్స సాయి రాజు, యస్ యం సి చైర్మన్ జల్లి అశ్విని మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# న్యాయానికి అండగా నిలవాలి

● ఐ ఎ ఎల్ ఆధ్వర్యంలో జ్యుడీషియల్ ఉద్యోగ నమూనా పరీక్ష





**విజయవాడ,జూన్ 28 (వార్తాప్రభ)** : న్యాయమూర్తులుగా పదోన్నతి పొందే అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్ ) బెజవాడ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నమూనా పరీక్షలు శనివారం నాడు న్యాయ సముదాయ ప్రాంగణం నందు నిర్వహించారు. రెండు గంటల సమయం పాటు నిర్వహించిన పరీక్షకు 60 మంది న్యాయవిద్యార్థులు హాజరయ్యారు. పరీక్షను అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాషా లు ప్రారంభించారు. చలసాని మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనదని, దానికి కళంకం తీసుకు రాకూడదని, సమాజానికి న్యాయపరమైన సేవలు అందించాలని సూచించారు. ఐ ఏ ఎల్ ఆవిర్భావం, నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించారు. బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో న్యాయ మూర్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి లాయర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి శివప్రసాద్ రాజు అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు ఎమ్ ఏ షరీఫ్, ప్రతినిధులు ఈ ఎస్ ప్రసాద్, బోను జయమ్మ, జే వి రావు, సురేష్, బీబీఏ కార్యదర్శి కెవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# లా కాలేజీ స్టూడెంట్ పై సామూహిక అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

● బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఏ.కే.బాషా, కనిశెట్టి వెంకటరంగారావుల డిమాండ్

**విజయవాడ,జూన్ 28 (వార్తాప్రభ)** : కోల్‌కతా రాష్ట్రంలోని లా కాలేజీ లో విద్యార్థినిపై అదే కాలేజీలో మాజీ విద్యార్థి , ప్రస్తుత విద్యార్థులు ఇద్దరు కలిసి సామూహిక అత్యాచారం చేయటం ఆటవికమని, దారుణమని బెజవాడ బాద అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని, కాలేజీ యాజమాన్యం ఇంత జరుగుతున్నా గాని నిద్రపోతున్నట్లుగా నటించటం, నిందితులకు రాజకీయ పార్టీ అండ ఉండటం వలనే అని బి బి ఏ. నాయకులు పేర్కొన్నారు. నిందితుల్లో ఒకరు అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా, అదే కాలేజీ మాజీ విద్యార్థిగా, అతను క్రిమినల్ లాయర్ గా ఉండటం. ప్రస్తుతం లా కాలేజీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఈ ఘటనలో నిందితులు కావడం ఘోరం మన్నారు. ఆంధ్రప్రదేశ్ లిరాష్ట్రంలోని వివిధ లా కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, న్యాయవాదులు సోమవారం నల్ల బ్యాడ్జెలు లు ధరించి కోర్టుకు హాజరు కావాలని, ఈ విధంగా నిరసన తెలపాలని ఈ ఘటనలోని నిందితుల పై తక్షణమే చర్యలు తీసుకోకపోతే , మరో రూపంలో ఇలాంటి సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాషా తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జి.వరహ లక్ష్మి, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ, లేడీస్ సెక్రటరీ కే అనురాధ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## -11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం



**గుడివాడ,జూన్ 28 (వార్తాప్రభ)** : స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు కాంపౌండ్ నందు ది 5/7/25 వతేదీన జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల లీగల్ సేవాధికార కమిటీ చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు సూచించారు. శనివారం ఉదయం కోర్టు హాలులో పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్‌అదాలత్ లో రాజీపడదగిన అన్ని కేసులను పరిష్కరించటం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు పోలీసు అధికారులు రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్) శ్రీమతి పి. గాయత్రి గారు, పలువురు సి.ఐ.లు, ఎస్సై లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యకర్ పథకం పై విస్తృత ప్రచారం..





**మచిలీపట్నం,జూన్ 28 (వార్తాప్రభ)** : ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి. పుల్లారెడ్డి ,డైరెక్టర్ టెక్నికల్ ఎ. మురళి కృష్ణ. కృష్ణా సర్కిల్ మచిలీపట్నం వచ్చి సూపర్డెంట్ ఇంజనీర్ కార్యాలయంలో పలు అంశాల మీద సమీక్ష సమావేశం నిర్వహించినారు. అగ్రికల్చర్ సర్వీస్ లు త్వరత గతిన పనులు పూర్తి చేసి రిలీజ్ చేయవలసిందిగా ఆదేశించారు. సరఫరా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు. వోల్టేజస్ నివారించుటకు ప్రతిపాదనలు పంపి కొత్త లైన్లు పూర్తి చేయవలసిందిగా ఆదేశించి పీఎం సూర్యగర్ పథకం ను వినియోగదారులకు విస్తృతంగా ప్రచారం చేసి ఎక్కువ సర్వీస్ లు సోలార్ కనెక్షన్ లు చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ ఎం. సత్యానందం , సర్కిల్లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్ మహేందర్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ చందర్ యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్
**వార్త ప్రభ, హైదరాబాద్**

## జర్నలిస్టు కిరణ్ కుమార్ గండికోట ఆర్థిక సహాయం అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం. జూన్ 28 ( ): మంచానికి పరిమితమైన సతీష్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కిరణ్ గండికోట ప్రమాదవశాత్తు గోడ కూలి నడుము మీద పడడంతో గుబ్బల సతీష్ వెన్నుపూస దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. కుటుంబ పోషణకు ఆటోడ్రైవర్ వృత్తిగా జీవనం సాగిస్తున్న సతీష్ గత 15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అవస్థలు పడుతు దీన పరిస్థితి.ఆర్థికంగా కుటుంబం నలిగిపోతుంది.వైద్యం, మెడిసిన్స్ కొరకు వేలాది రూపాయలు ఖర్చవుతుంది.సతీష్ దీన పరిస్థితి కుటుంబ ఇబ్బందులను ఆర్థిక ఇబ్బందులను గమనించిన గండికోట కిరణ్ గుబ్బల సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని నేనున్నానని ధైర్యం చెబుతూ.. సతీష్ కు ప్రతినెల వెయ్యి రూపాయలు మెడికల్ ఖర్చులకు అందజేస్తున్నారు. ఈనేపథ్యంలో సతీష్ రెండు కాళ్లు తొలగించకుంటే ప్రాణాలకే ప్రమాదమని, హైదరాబాద్ లోని ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు.సాయం చేయటానికి మంచి మనసుతో పాటు ఆర్థిక సాయం కూడా చేసే తత్వం ఉన్న కిరణ్ వారికి అండగా నిలిచి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు..ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వు ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం దైవత్వం మరొకటి లేదు అనే కొటేషన్లు చదువుకొని వదిలిపెట్టే వారే ఉన్న నేటి సమాజంలో అందుకు భిన్నంగా కిరణ్ కుమార్ గండికోట ఆచరణలో చేసి చూపుతున్నారు.గుబ్బల సతీష్ కుటుంబం వ్యాపారం చేసుకోవడానికి అవసరమయ్యే పెట్టుబడి పెడతానని హామీ ఇచ్చారు.. దీంతో పట్టణంలోని పలువురు జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట రీల్ హీరోల కంటే రియల్ హీరో అంటూ అభినందనలు తెలుపుతున్నారు.

## ఎమ్మెల్యే తో కలిసి ఫ్లైఓవర్ ప్రారంభానికి కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**కూకట్ పల్లి జూన్ 28(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎస్ సి చైర్మన్ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండాపూర్ ఫ్లైఓవర్ ఓపెనింగ్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.



శనివారం వివేకానంద నగర్ లోని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే నివాసం నుండి కొండాపూర్ ఫ్లైఓవర్ ఓపెనింగ్ కు తరలిన జనంపల్లి పురంధర్ రెడ్డి, సంజీవరెడ్డి రామకృష్ణ గౌడ్,హరినాథ్,రామ్ చందర్, ఇబ్రహీం,లింగం,చందు,జి. ప్రసాద్,శ్రీధర్,పవన్, నరసింహారావు,రమేష్,అశోక్, మహిళ నాయకురాలు సరూప, తదితరులు బయలుదేరారు

# తిరుమలలో హైదర్ నగర్ చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన.

## ఆకట్టుకున్న రుహని కూచిపూడి నృత్య అకాడమీ చిన్నారులు.

**కూకట్ పల్లి, జూన్ 28(వార్తాప్రభ):**తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో హైదరాబాద్ చిన్నారుల కూచిపూడి నృత్యం పలువురుని ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్ నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ సందర్భంగా రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ రుహని కూచిపూడి అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా





సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గా గైరబోని నితిన్ యాదవ్



**హైదరాబాద్, జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం యువజన విభాగం కార్యదర్శిగా నాంపల్లికి చెందిన గైరబోని నితిన్ యాదవ్ గారిని ఆ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ గారి ఆదేశాల మేరకు నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో నియామక పత్రని అందచేసిన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ గారు. ఈ సందర్భంగా నితిన్ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శిగా నన్ను నియమించినందుకు సంతోషంగా ఉంది అన్నారు. నా పై నమామకం ఉంచి రాష్ట్ర




యువజన విభాగం కార్యదర్శిగా నియమించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ సంరక్షకులు బద్దుల బాబు రావు యాదవ్ కి, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ కి, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు యశ్వంత్ యాదవ్ మరియు సహకరించిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. యాదవ సంస్కృతిని కాపాడే విధంగా తగిన కృషి చేస్తానని, పాడి పాషువులకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు యాదవులకు లబ్దిపొందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అలాగే రాష్ట్ర యువజన అధ్యక్షుల ఆదేశాలమేరకు ప్రతి మండలం లోని యువ యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం విజయ్ యాదవ్, త్రినై యాదవ్, తన్మయా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులకై రాజధానిలో ఎమ్మెల్యే వేట!!

- డెవలప్మెంట్ దృష్ట్యా చీఫ్ సెక్రటరీ, ఆరోగ్యమంత్రికి రిక్వెస్ట్
- రామగుండం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం
- ప్రజా పాలనలో ప్రజా ఆరోగ్యమే ప్రథమం
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**నిధులకై రాజధాని హైదరాబాదులో ఎమ్మెల్యే వేట కొనసాగుతున్నది. తాజాగా శనివారం చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలను వారి వారి కార్యాలయంలో ఎమ్మెల్యే కలిసి అభివృద్ధి కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరుతూ విజ్ఞప్తి పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... గత 20 నెలలుగా రామగుండం సమగ్ర అభివృద్ధికి



కట్టుబడి పని చేస్తున్నాం అని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడానికి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ సౌకర్యాలను ఏర్పరచడానికి, అదునాతనమైన వైద్య సేవలను ప్రజానీకానికి అందించడానికి ఆరోగ్య శాఖ మంత్రిని నిధుల కోసం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రామగుండం రూపురేఖలు మార్చే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది అని మరో రెండు సంవత్సరాల్లో రామగుండం అధునాతనమైన ప్రాంతంగా రూపుదిద్దుకోబోతున్నదని సంతోషం వ్యక్తం చేశారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## జగన్నాథుని రథయాత్ర ఆధ్యాంతం ఆధ్యాత్మికతను నింపింది

### శాసనసభ్యులు అరికపూడి గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 28 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాంనగర్ కాలనీ లో గల ఆర్ఎస్ బ్రదర్స్ షో రూమ్ వద్ద జాతీయ ప్రధాన రహదారి పై ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ మియాపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడి నామస్మరణతో నగరం పులకరించింది.జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసింది.జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది.హరే కృష్ణ.. హరే రామ భజనలు, నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు అని వివిధ దేశాల ఇస్కాన్ భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.వివిధ మఠాల పెద్దలు పాల్గొని కృష్ణ భజనలు,కీర్తలను ఆలపించారు.కోలాటాలు, నృత్యాలు చేస్తూ రథ యాత్ర కొనసాగింది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్రపు గంగాధర్ రావు,శా భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా సంపు నిర్మాణం!!

- మోటార్ పంపుల ఏర్పాటు ఇంకెప్పుడు?
- ప్రజలకు తాగునీటి సరఫరా చేసేది ఎన్నడు
- తక్షణమే సమస్య పరిష్కరించండి
- నగర కమిషనరుకు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు
- 20వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**అసంపూర్తిగా చేపట్టిన సంపు నిర్మాణం వలన డివిజన్ ప్రజల తాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనను, డిమాండును తెలియజేస్తూ సోషల్ మీడియా వేదికగా నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనరుకు ఫిర్యాదు చేశారు. మోటార్ పంపులు ఏర్పాటు చేయకపోవడంతో నీటి సమస్య రోజురోజుకు తీవ్రతను అవుతున్నదని, తక్షణమే సమస్య పరిష్కరించి ప్రజా అవసరాలను తీర్చాలని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు తెలియజేసినారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ జూన్ 28 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారేగూడెం శ్రీ లక్ష్మీ నగర్ లో గ్రామస్థులు ఏర్పాటు చేసిన బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఆర్ఎస్ దుండిగల్ మున్సిపాలిటీ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ శంభీపూర్ సుదర్శన్, నాయకులు కొత్తగూడెం శ్రీశైలం ముదిరాజ్, కొత్తగూడెం యాదగిరి, నాగార్జున, బాల్ రాజు, శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగరాజు, కాలనీ సభ్యులు మురళి, రామ్ బాబు, నవీన్, విజయ్, మచేందర్, వీరస్వామి, శ్రీను, స్థానికులు, గ్రామస్థులు, నాయకులు తదితరులు.

## దమ్మన్న పేట అడవిలో గిరిజనులను అడ్డుకున్న ఆటవీ, పోలీసు అధికారులు

**మంచిర్యాల, జూన్ 28 (వార్తాప్రభ)** దండేపల్లి మండలం లింగాపూర్ అటవీ బీట్ లోని దమ్మన్న పేట అటవీ ప్రాంతంలో చెట్లను తొలగించి అటవీ భూములు చదును చేయడానికి గిరిజనులు ప్రయత్నం చేసారు.

# కూటమి పాలనను విమర్శించే నైతిక హక్కు వైసీపీకు లేదు

- జగన్ కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి.
- హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు.
- ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు.
- జగన్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారు.
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు
- విలువలతో కూడిన రాజకీయం అవసరం.
- వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్.

**రామచంద్రపురం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. వైసీపీ నాయకులకు కనిపించుట లేదా.. అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం. ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం. దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను



తుంగలో తొక్కారని ఆక్షేపించారు. నా ఎస్సీ.. నా బీసీ. నా మైనారిటీలు.. అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు. ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారు.. ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు. దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు. రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు. పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి, బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ, విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు. పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం..విలువలు లేవు. ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యను.. కానీ విలువలు ముఖ్యం. వైసిపి పార్టీ సీను అయిపోయింది. ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండి. ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం. ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు, ప్రజలకు అంకితం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం.. అభివృద్ధి మా ప్రధాన అజెండా.. వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.

# ఎడిటోరియల్

## మళ్ళీ చిన్నమ్మేనా ?

దేశంలో ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు రంగం సిద్ధం అయింది. జూలై 1న ఎన్నికతో మొత్తానికి మొత్తం 14 రాష్ట్రాలలో కొత్త అధ్యక్షులు వస్తారు దానికి సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ని కేంద్ర బీజేపీ నాయకత్వం తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం చూస్తే కనుక ఈ నెల 29న ఆయా రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులను ఎన్నిక కోసం నోటిఫికేషన్ ని విడుదల చేస్తారు. ఈ నెల 30న అధ్యక్ష పదవి కోసం పోటీ పడే వారి నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.ఎన్నికను జూలై 1న నిర్వహిస్తారు. ఈ ఎన్నికల్లో పోటీ పడే వారి విషయంలో చూస్తే ఏకాభిప్రాయానికే ఎక్కువగా అవకాశం ఉంటుంది అని అంటున్నారు. ప్రత్యేకించి బీజేపీ జాతీయ అధినాయకత్వం సీల్ కవర్ కల్చర్ ని ప్రవేశపెట్టడం కానీ ఆయా రాష్ట్రాలకు ఎవరు అధ్యక్షులుగా ఉంటే బాగుంటుందో సూచిస్తుంది అని అంటున్నారు. అలా హైకమాండ్ పెద్దలు చెప్పిన పేరుకు భిన్నంగా ఎవరూ వ్యవహరించే అవకాశాలు అయితే అసలు ఉండవు. దాంతో మొత్తానికి ఏకాభిప్రాయానికే అంతా రావాల్సి ఉంటుంది అని అంటున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే ప్రస్తుత అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరినే తిరిగి కొనసాగిస్తారు అని అంటున్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ల పాటు కూడా వారికి చాన్స్ వరసగా ఇవ్వవచ్చు. అలా పురందేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తిగా ఉందని అంటున్నారు.పురందేశ్వరి 2023లో బాధ్యతలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారు. ఆమె బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు.వివాదాలకు దూరంగా ఉంటారు. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తున్నారు. ఇపుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే మంచి అభ్యర్థి ఎవరున్నారు అన్న చర్చ కూడా ఉంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో పొత్తుల వంటి వాటి విషయంలో టీడీపీతో కో ఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షురాలిగా ఉండడమే బెటర్ అని ఆలోచిస్తున్నారు.ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్ళీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలిసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక కేంద్ర మంత్రిగా పనిచేసిన పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు జనసేన నేతల సత్కారం



**ఇబ్రహీంపట్నం,జూన్ 28( వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్లు కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావులను జనసేన పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించారు. కొండపల్లి మున్సిపాలిటీలో సమస్యలు వివరించి దానిని పరిష్కారం కోసం కృషి చేయాలని జనసేన నాయకులు కోరారు. తప్పకుండా అందరూ కలిసి కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకుందామని వారు ఈ సందర్భంగా జనసేన నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, సెంట్రల్ ఆంధ్రా ప్రచార కమిటీ సభ్యుడు యర్రంశెట్టి నాని, అశోక్ బాబి, యర్రంశెట్టి సాయి, రామాంజనేయులు, కుంచం ప్రసాద్, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పేయ్యేరు గ్రామంలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎంపీపీ రామిశెట్టి.



**ముదినేపల్లి జూన్ 28 (వార్తా ప్రభ)** రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి.. ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ మండలం లోని.. పెయ్యేరు పంచాయతి లోని (ఆటోనగర్) లో. పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు ఈ ఉదయం శంకుస్థాపన చేశారు.ఎన్నో ఏళ్లుగా బాధపడుతున్న ఆటోనగర్ కాలని వాసులు సంతోష వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో.. గ్రామ సర్పంచ్ అల్లు సుశీల, బీజేపీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,బీజేపీ మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి,బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు తలగలపు రామకృష్ణ,మరియు నియోజకవర్గ వైయస్సార్ టియుసి విభాగ అధ్యక్షులు సాక్షి సాయిబాబు సీనియర్ నాయకులు జాస్తి చంటిబాబు, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్,గంది రామారావు,శేఖర్, తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాత్ముల వాక్కులు




దోచు బద్ద శత్రువులు
కీడు చేయు అసూయ
గమనించు దాని మాయ
జాగ్రత్త అవుతుంది
తుదకు విషాద లోయ
చెడ్డ వారి నెయ్యము
పీడించే దయ్యము
ఉండాలి ఎప్పుడూ
వీలైతే దూరము
అతి చిన్నది జీవితము
కావాలి సార్ధకము
శ్వాస ఉన్నంత వరకు
పడాలి ఉపయోగము
మానుకొనుము కలతలు
అనునిత్యం గొడవలు
అవే మనశ్శాంతిని

**గద్వాల సోమన్న,**
9966414580

# ఉద్యోగ ఎంపికలో భావవ్యక్తీకరణ కీలకం





**విజయవాడ పశ్చిమ, జూన్ 28:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రాంగణ ఎంపికలతో సహా వివిద స్థాయి ఉద్యోగాల ఎంపికలో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రముఖ ఆంగ్లవిద్యావేత్త డాక్టర్ ఎ.సురేశ్ బాబు అన్నారు. కె.బి.ఎన్. కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శనివారం "ఇంపార్టెన్స్ ఆఫ్ ఎఫెక్టివ్ ప్రజెంటేషన్ స్కిల్స్ ఫర్ ఇంటర్వ్యూస్" అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న సురేశ్ మాట్లాడుతూ అధునాత సాంకేతిక ప్రపంచంలో పోటీకి తట్టుకుని నిలబడటానికి విద్యార్హతలతో పాటు భాషా నైపుణ్యాలు తప్పనిసరి అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్, కాన్ఫిడెన్స్ బిల్డింగ్ టెక్నిక్స్, టోన్ అండ్ టైమింగ్ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. విద్యార్థులు ఇంటర్వ్యూలకు ఎలా సిద్ధపడాలి, వారి ప్రొఫైల్ను ఎలా ప్రజెంట్ చేయాలో యాక్షన్ప్లాన్తో సహా సూచనలు ఇచ్చారు. ఉద్యోగం కోసం ఎంచుకున్న సంస్థ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని, అందుకు అనుగుణమైన అవగాహనతో ఇంటర్వ్యూకు సాధన చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఆశావహ దృక్పథం, సానుకూల ధోరణి ఇంటర్వ్యూలో ఎంపిక కావటానికి అత్యంత అవసరమన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు. అధ్యాపకులు ఎస్.శాంత, కె.రాధ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చు.

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 28 (వార్తప్రభ)** విజయవాడలోని మహానాడు రోడ్డులో గల సుజన ది వెన్యూ కన్వెన్షన్ నందు శనివారం విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష 360 కార్యక్రమంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు , వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి , సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిషా తో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ఇది ఒక వినూత్న కార్యక్రమం అని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో సీసీ కెమెరాలు అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో హౌస్ రోబరి జరిగితే దానిని జగ్గయ్యపేట పోలీసు వారు వెంటనే సిసి ఫుటేజ్ ల ద్వారా ఛేదించారు. అదేవిధంగా చైన్ స్నాచింగ్ కేసును కూడా చేదించి నేరగాళ్లను పట్టుకున్నారు. మిస్సింగ్ కేసు ఇలా ఎన్నో కేసులను చేదించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రజల నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వాణిజ్య కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నేరచరిత్ర గల వారిపై నిఘా పెట్టడం సులభమవుతుంది. ఈ సీసీ కెమెరాలు నేరస్థులకు భయాన్ని కలిగిస్తాయి, చట్టబద్ధంగా జీవించే ప్రజలకు రక్షణ కల్పిస్తాయని అన్నారు.అంతేకాక, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనిపించే విషయాలను పోలీసులకు తెలియజేయాలి. మనమంతా కలిసి పనిచేస్తేనే సమాజాన్ని నేరాల నుంచి రక్షించగలుతాం అని తెలిపారు.

# ఘనంగా జరిగిన మైత్రి ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం.



**మచిలీపట్నం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైత్రి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం శనివారం మచిలీపట్నంలో షార్కి గర్ల్స్ హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల లో 629 సేవా కార్యక్రమాలు నిర్వహించి మైత్రి ఫౌండేషన్ ప్రజలు నుండి మననలు పొందిన సేవా సంస్థగా గుర్తింపు పొందిందని మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ. ఆర్. కే. వరప్రసాద్ అన్నారు. గత మూడు సంవత్సరాలలో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు బట్టలు ఇచ్చే కార్యక్రమాలు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సహాయాలు వంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ కార్యదర్శి డి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మానవ సేవే" మాధవసేవ" అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మైత్రి ఫౌండేషన్ సేవలని అన్నారు. ( గత ఏడాది వరదల సమయంలో తోట్లవల్లూరు విజయవాడలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయం అని అన్నారు. తల్లి తండ్రి లేని పిల్లలకు చదువు అందించడంలో మైత్రి ఫౌండేషన్ సహకారం మరో లేనిదని అన్నారు. స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఉత్తమ సేవా సంస్థగా మైత్రి ఫౌండేషన్ సేవలు అందించిందని ప్రతి విద్యార్థిలో లీడర్ షిప్ లక్షణాలు విద్యార్థుల దశ నుండే పెంచుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేదవారి సహాయ సహకారాల కోసం ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ మూడు సంవత్సరాలలో 629 కార్యక్రమాలు చేయటం ఇతర స్వచ్ఛమైన సంస్థలకు ఆదర్శప్రాయం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్తోమతబట్టి సమాజంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, సహాయం అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని అన్నారు

# పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.శనివారం ఉదయం కృష్ణా విశ్వవిద్యాలయంలో అకాడమీ బ్లాక్ లోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వ్యక్తిత్వ వికాసము, ప్రేరణ తరగతులను జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో ఉన్న వనరులు గాని భూమి కానీ ఖనిజాలు గాని ఉంటే సరిపోదని సరైన ప్రజలు ఉండాలన్నారు. ఆ ప్రజలను మంచివారిగా తీర్చిదిద్దాలంటే ఒక ఉపాధ్యాయునికే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థుల జీవితాలను వారి తలరాతలను మార్చగలిగే శక్తి సామర్థ్యం ఒక్క టీచర్కే ఉంటుందన్నారు. హనుమంతుని శక్తి ఆయనకు తెలియదని ఆ శక్తిని తెలిసే విధంగా ఆయనను కార్యోన్ముఖులుగా చేసి ముందుకు సాగేలా ప్రేరణ చాలా ముఖ్యమన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా వారి శక్తి సామర్థ్యాలు తెలుసుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గాని ఉపాధ్యాయురాలు గాని తనకు అప్పగించిన సబ్జెక్టును ఎంతవరకు ప్రేమిస్తున్నారో ఆ సబ్జెక్టు కోసం ఎంత సమయం కేటాయిస్తున్నారో, పాఠాలు చెప్పేందుకు అవసరమైన నోట్స్ తయారు చేసుకున్నారా లేదా, ఆంగ్ల ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల వార్తాపత్రికలు చదువుతున్నారా లేదా ,తెలుగు ఉపాధ్యాయులు కాంపోజిషన్స్ రాస్తున్నారా లేదా, గణిత ఉపాధ్యాయులు వేదిక గణితం, అబాకస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్ వంటి అంశాల్లో దృష్టి సారిస్తున్నారా లేదా ఒకసారి పరిశీలన చేసుకుని ఆ దిశగా దృష్టి సారించాలన్నారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారి స్థాయికి తగ్గట్టుగా చదువు చెబుతున్నారా అనే విషయం పైన ఒకసారి ఆలోచించాలన్నారు.ఈ సందర్భంగా జపాన్, ఉక్రెయిన్ దేశాలు ప్రపంచ పటంలో ఎలా ఎదిగాయనే విషయం పైన సోదాహరణంగా వివరించారు.జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 82.32 శాతం ఫలితాలను సాధించిందని, 161 మంది విద్యార్థులు షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగు అంకెల లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా ఫలితాలు రావాలని, రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలని, ఇందుకోసం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకించి శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఒకటి నుండి 5వ తరగతిలో కనీసం 60 మంది విద్యార్థులు ఉంటే ఒక ప్రధానోపాధ్యాయులు, 5 మంది ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు.ఆ ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టి నిర్ణీత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.రిసోర్స్ పర్సన్ లు ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, నండూరి సుబ్బారావు వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు.ఈ ప్రేరణ తరగతుల్లో విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కే రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఉష, ఉపవిద్యాధికారులు, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యాం ను పరామర్శించిన దారపనేని



**కనిగిరి జూన్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అనుచరులు, చిన్ననాటి స్నేహితులు అయినటువంటి అయినా బత్తిని ఘనశ్యాం ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో కొంత అస్వస్థతకు గురైన ఘనశ్యాం చెన్నైలోని అపోలో హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన ఘన శ్యాం ను దారపనేని ఒంగోలులోని ఘన శ్యాం నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. వరద నాగేశ్వరరావు స్వామి, తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని



**కనిగిరి జూన్ 28 వార్తా ప్రభ ప్రతినిధి** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, ధర్మపత్ని సుధారాణి, కుమారులు శ్రీరామ్ చౌదరి, నందకిషోర్ చౌదరి శనివారం కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చావ కాంతమ్మ, మేడసాని వెంకటస్వామి, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దారపనేని సుబ్బారావు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ తో దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన శ్రీరాం సాయి ప్రసాద్



**జగ్గయ్యపేట జూన్ 28 (వార్తప్రభ )** మండలం, అన్నవరం గ్రామానికి చెందిన మడతనపల్లి అర్జునరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే విజయవాడలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేయించుకుని అనంతరం చికిత్స చేయించుకున్న మెడికల్ బిల్లులను అన్నవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు డోకుపర్తి విష్ణు ద్వారా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా తక్షణమే ఎమ్మెల్యే సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 40,350 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి సోదరులు శ్రీరాం సాయిప్రసాద్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డు పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 28 (వార్తప్రభ)**శుక్రవారం సాయంత్రం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక 22వ వార్డు నందు, వారి సమస్యలను తెలుసుకునేందుకు 22వ వార్డు నందు ఎమ్మెల్యే పర్యటించడం జరిగింది.ప్రజలు పలు సమస్యలను విన్నవించగా యుద్ధ ప్రాతిపదికన వీధిలైట్లు, బోరు ఏర్పాటు చేయడమైనది. అలాగే మంచినీటి సమస్య ఉందని తెలపడంతో పైప్ లైన్ కు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో అత్యవసరంగా చేయవలసిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడతామని, జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికై ముందుకెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు, జగ్గయ్యపేట పట్టణ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రకటన

నాక్లయింటు మనీరా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌గా (లోగడ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్) హైదరాబాద్, జూబ్లీహిల్స్, రొడ్డు నెం. 36, ఫ్లాట్ నెం. 484/ఎ, 4వ అంతస్తు, తరుపున డైరెక్టర్ జి.కొటిరెడ్డి కుమారుడు బసిరెడ్డి, (పాన్ నెం.AABCR4562J) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈబహిరంగ ప్రకటనద్వారా తెలియ జేయునది ఏమనగా:

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా 1 టు 4 అయిటంల ఆస్తులను మంత్రాల శివ శంకరశాస్త్రిగారి నుండి విక్రయ ద.నెం. 1596/2000, 1542/2000, 1549/2000, 1538/2000, 5వ అయిటం ఆస్తిని కొండూరు అబ్బులుగారి నుండి విక్రయ ద నెం. 279/2004, మరియు 6వ అయిటం ఆస్తిని గదిరాజు రవికుమార్ రాజుగారి నుండి విక్రయ ద.నెం. 865/2025, సబ్ గిజిష్టరు ఆఫీసు పెడన ద్వారా రిజిష్టరు పొంది యున్నారు. 6వ అయిటం ఆస్తికి లింకు దస్తావేజు విక్రయ ద.నెం. 8/2005 అయివున్నది.

ది.21-06-2025న మనీరా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (లోగడ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క ఉద్యోగి అయిన భీమనబోయిన శివరాం గారు ప్లాంటు నుండి కంపెనీ తాలుకు ఒరిజినల్ విక్రయ దస్తావేజులు జిరాక్సు నిమిత్తం తన ద్విచక్రవాహనంపై పెడనకు తీసుకొనివెళ్ళుచుండగా ఒరిజినల్ విక్రయ ద.నెం. 1596/2000, 1542/2000, 1549/2000, 1538/2000, 279/2004, 8/2005 పోయినవి గమనించి ఎంత వెతికినను దొరకలేదు. కావున నా క్లయింటు ది.25-06-2025న పెడన పోలీసువారికి రిపోర్టు ఇచ్చి సర్టిఫికెట్ కూడా పొంది యున్నారు.

నాక్లయింటు సదరు ఆస్తులను ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలనుండిగానీ, వ్యక్తులనుండిగానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తులపైగానీ, లింకు దస్తావేజులు పైగాని, ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ బహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటు గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, కార్పొరేట్/(ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలను గానీ వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

**1వ అయిటం (విక్రయ దస్తావేజు నెం. 1596/2000)**

కృష్ణా జిల్లా, పెడన సబ్-రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొండెపూడి గ్రామం, కొత్త సర్వే నెం.45, పూర్తి విస్తీర్ణం య. 3.80 సెంట్ల లోని 1/4వ వంతు య.0.97 సెంట్లు భూమికి హద్దులు:

**ఉత్తరం** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు
**దక్షిణం** : శలపాటి వీర ప్రసాద్ మరియు ఇతరుల భూమి హద్దు
**తూర్పు** : కొండ్రు అబ్బులు మరియు ఇతరుల భూమి హద్దు
**పడమర** : మెస్సర్స్ ఆర్.ఎ.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు

**2వ అయిటం (విక్రయ దస్తావేజు నెం. 1542/2000)**

కృష్ణా జిల్లా పెడన సబ్-రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొంకెపూడి గ్రామం, కొత్త సర్వే నెం.45, పూర్తి విస్తీర్ణం య.3.89 సెంట్ల లోని 1/4వ వంతు య.0.97 సెంట్లు భూమికి హద్దులు:

**ఉత్తరం** : మెస్సర్స్ ఆర్.వి.కె. వినర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు
**దక్షిణం** : శలపాటి వీర ప్రసాద్ మరియు ఇతరుల భూమి హద్దు
**తూర్పు** : కొండ్రు అబ్బులు మరియు ఇతరులు భూమి హద్దు
**పడమర** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు

**3వ అయిటం (విక్రయ దస్తావేజు నెం.1549/2000)**

కృష్ణా జిల్లా, పెడన సబ్-రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొంకెపూడి గ్రామం, కొత్త సర్వే నెం.46, పూర్తి విస్తీర్ణం య.3.89 సెంట్ల లోని 1/4వ వంతు .0.97 సెంట్లు భూమికి హద్దులు:

**ఉత్తరం** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు
**దక్షిణం** : శలపాటి వీర ప్రసాద్ మరియు ఇతరులు భూమి హద్దు
**తూర్పు** : కొండ్రు అబ్బులు మరియు ఇతరులు భూమి హద్దు
**పడమర** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు

**4వ అయిటం (విక్రయ దస్తావేజు నెం.1539/2000)**

కృష్ణా జిల్లా, పెడన సబ్-రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొండెపూడి గ్రామం, కొత్త సర్వే నెం.45, పూర్తి విస్తీర్ణం య.3.89 సెంట్ల లోని 1/4వ వంతు య.0.98 సెంట్లు భూమికి హద్దులు:

**ఉత్తరం** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు
**దక్షిణం** : శలపాటి వీర ప్రసాద్ మరియు ఇతరుల భూమి హద్దు
**తూర్పు** : కొండ్రు అబ్బులు మరియు ఇతరుల భూమి హద్దు
**పడమర** : మెస్సర్స్ అర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు

**5వ అయిటం (విక్రయ దస్తావేజు నెం.279/2004)**

కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొంకెపూడి గ్రామం. ఆర్.ఎస్.నెం.44/1, విస్తీర్ణం య.1.00 సెంట్లు భూమికి హద్దులు :

**తూర్పు** : ఈ నెంబరులోని కొండ్రు అబ్బులు గారి మిగిలిన భూమి హద్దు
**దక్షిణం** : ముంత జానకమ్మ గారి భూమి హద్దు
**పడమర** : మెస్సర్స్ ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు
**ఉత్తరం** : ఎంట బోధి

**6వ అయిటం (విక్రయ దస్తావేజు నెం. 865/2025)**

కృష్ణా జిల్లా, పెడన సబ్-రిజిస్ట్రార్, పెడన మండలం, కొంకెపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని కొంకెపూడి గ్రామం, ఆర్.ఎస్. నెం. 45, విస్తర్ణం య.1.38 సెంట్లు భూమికి హద్దులు:

**తూర్పు** : యమ్. ధమయంతమ్మ గారి భూమి మరియు ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ హద్దు
**దక్షిణం** : యస్. వరప్రసాద్ మరియు ఇతరుల భూమి హద్దు
**పడమర** : యస్. వరప్రసాద్ మరియు ఇతరుల భూమి హద్దు
**ఉత్తరం** : ఆర్.వి.కె. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమి హద్దు

ఇట్లు
**వాకా రామగోపాల్ గౌడ్**, న్యాయవాది,
డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి,
సెల్ నెం. 9848116475

మంగళగిరి,
ది.....-06-2023

## విద్యార్థి దశలోనే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి - ఎస్ ఐ గణేష్ కుమార్



**కృత్తివెన్ను,జూన్ 28 (వార్తాప్రభ) :** విద్యార్థి దశలోనే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండడం వారి భవిష్యత్తుకు ఎంతో అవసరం అని బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ అన్నారు. శనివారం పెందూరు లోని గవర్నమెంట్ హైస్కూల్ నందు 8,9,10 తరగతుల విద్యార్థులతో సమావేశమైన ఎస్సై చట్టాల గురించి తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు తమ హక్కులను కాపాడుకోవడానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి సమాజంలో గౌరవంగా జీవించడానికి సహాయపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు లైంగిక వేధింపుల చట్టం, సైబర్ నేరాల గురించి సమాజంలో ఉపయోగపడే వివిధ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు

## రూ.60లక్షలతో పార్కు అభివృద్ధికి శ్రీకారం

- కోరమాండల్ పెర్టిలలైజర్స్ సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,జూన్ 28 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ వాకల పూడి గ్రామం, వినాయక రామకృష్ణ నగర్ లో సుమారు రూ.60 లక్షల తో పార్కు, ప్రహరీ గోడ,వాకింగ్ ట్రాక్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వారు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల అభివృద్ధికి ముందుండి నడిపిస్తున్నారని అన్నారు.ఇప్పటి వరకు ఆర్వో ప్లాంట్లు,పార్కులకు సిఎస్సార్ ఫండ్స్ తో నిర్మించి ప్రజలకు అనేక అవ సరాలు తీరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు,అధికారులు, కోరమండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# Sree Co-operative Urban Bank Ltd.

No.C-911, Jawahar Street, KAKINADA - 533 001, Ph: 2367272,
The Third Schedule Under Section 29 of Banking Regulation Act, 1949

**Form A Form of Balance Sheet**

**Balance sheet of SREE CO-OPERATIVE URBAN BANK LTD. (No. C 911)**

**Balance Sheet as at 31 st March, 2025**

| Sl. No. | Capital and Liabilities | Schedule | As on 31-03-2025 (current year) Rs. Ps. | As on 31-03-2024 (Previous year) Rs. Ps. |
|---|---|---|---|---|
| 1. | Capital (Shares) | 1 | 12210200.00 | 11495800.00 |
| 2. | Reserves and surplus | 2 | 27964048.74 | 25532133.21 |
| 3. | Deposits | 3 | 242749654.94 | 219666077.50 |
| 4. | Borrowings | 4 | 0.00 | 0.00 |
| 5. | Other liabilities and provisions | 5 | 2513113.00 | 2621895.00 |
| | | Total | **285437016.68** | **259315905.71** |
| | **Assets** | | | |
| 6. | Cash and Balances with Reserve Bank of india | 6 | 12462916.00 | 12291382.00 |
| 7. | Balances with Banks and money at call and short notice | 7 | 11367158.24 | 11348634.22 |
| 8. | Investments | 8 | 81766390.95 | 77229309.00 |
| 9. | Advances | 9 | 177655243.28 | 155652044.28 |
| 10. | Fixed Assets | 10 | 576741.21 | 588039.21 |
| 11. | Other Assets | 11 | 1608567.00 | 2206497.00 |
| | | Total | **285437016.68** | **259315905.71** |
| | Contingent liabilities<br>Bill for collection | 12 | 0.00 | 0.00 |

**Form B**

**PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31-03-2025**

| Sl. No. | | Schedule | As on 31-03-2025 (current year) Rs. Ps. | As on 31-03-2024 (Previous year) Rs. Ps. |
|---|---|---|---|---|
| I. | **Income** | | | |
| | Interest earned | 13 | 29677199.97 | 26903293.00 |
| | Other Income | 14 | 751354.56 | 642526.59 |
| | | Total | **30428554.53** | **27545819.59** |
| II. | **Expenditure** | | | |
| | Interest expenses | 15 | 18424208.00 | 16146769.00 |
| | Operating expenses | 16 | 6019262.00 | 5685422.04 |
| | Provisions and contingencies | | | |
| | | Total | **24443470.00** | **21832191.04** |
| III. | **Profit/Loss** | | | |
| | Net Profit/Loss (-) for the year | | 5985084.53 | 5713628.55 |
| | Profit/Loss (-) brought forward | | | |
| | | Total | **5985084.53** | **5713628.55** |
| IV. | Appropriations | | | |
| | Transfer to statutory reserves | | | |
| | Transfer to other reserves | | | |
| | Transfer to Government / proposed dividend / Income Tax | | 1901723.00 | 1708007.00 |
| | **Balance carried over to balance sheet** | Total | **4083361.53** | **4005621.55** |
| | | Total | **5985084.53** | **5713628.55** |

**AUDITOR'S REPORT**

To the members of sree cooperative urban bank limited, Kakinada.

1. We have audited the attached balance sheet of sree cooperative urban bank ltd, As on 31-03-2025 and profit and loss account annexed there to for the year ended on that date. This financial statements are the responsibility of management. Our responsibility is to express our opinion on the financial statements based on our audit.

2. We conducted our audit in accordance with the auditing standards generally accepted in india. Those standards require that we plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free of material mis-statement.An audit includes Examining on a test basis, evidence supporting the amounts and disclosures in the financial statements.An audit also includes assessing the accounts principles used and significant estimates made by the management, as well as evaluating the overall financial statement presentation.We believe that our audit provides a reasonable basis for our opinion.

3. The balance Sheet and profit&loss account have been drawn up in form- A&B respective of the Third schedule (applicable to co-operative banks) to the banking Regulating Act, 1949. 4. Subject to the limitation of audit mentioned in Para 1 and 2 above and also subject to the notes on accounts reffered to in annexure on the accounts.

**We report that:**

1. We have obtained all the information and explanation which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit.
2. In our opinion proper books of accounts have been kept by the bank so far as appears from the examination of those books.
3. The Balance sheet and Profit & Loss Account dealt with by this report are in agreement with the books of account maintained by the bank.
4. In our opinion and to the best of our information and according to the explanations given to us, the said accounts read with the siginificant Accounting Policies and notes forming part of accounts give all the information as required by the Co-operative societies acts, 1964 and rules made there under,in the manner so required and give true and fair view in conformity with the accounting principles generally accepted in india (a) in the case of Balance Sheet, of the state of affairs of the bank as a 31-3-2025 and (b) in the case of Profit & Loss Account, of the Profit for the year ended on that date.
5. The Bank continued to be classified in Audit as Grade 'A' Bank for the year 2024-2025. Notes on accounts forming part of the Balance Sheet and Profit & Loss Account for the year ended 31-3-2025

**Significant. Accounting Policies:**

1. The financial Statements are prepared under historical cost convention and in accordance with the generally accepted accounting principles.
2. Fixed assets are accounted for on historical cost basis and depreciation is provided on WDV method as per the rates specified under the Income Tax Rules, 1962.
3. Advances are classified as performing and non-performing assets and provisions are made in accordance with the prudential norms prescribed by RBI.

For **RAMS & CO.,**
Chartered Accountants, Kakinada.
(Sd/-) M.V. Ramana, . C.A.Partner

Sd/-**Ch. S. S. R. K. Chowdary**
Chairman

Sd/-**N.V. Ramana**
Vice Chairman

Sd/-**Y.L. Chowdary**
Chief Executive Officer

Sd/- **Suresh Kumar Sharma**
Director

Ch. S.S.Prasad - Director
M. Jaya Sankar - Director
Janaki Ram Prasad. Ch - Director
Vinod Kumar Agarwal - Director
P. Veeranna Chowdary - Director
Smt. G.B.M.Tayaru - Director
B.V. Anjaneyulu - Director
Ch. Srihari Chowdary - Director
M. Ambikesava Rao - Director
Smt.T.Towdamma - Director
Smt.Y.LeelaKanya Kumari - Director
Smt.D.Usha Annapurna - Director

**PROFIT MAKING DIVIDEND PAYING 'A' CLASS BANK**

## పీవీకి నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్

**అమరావతి, జూన్ 28 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మార్చిన మహనీయుడు పీవీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. పీవీ నరసింహారావు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొంటూ ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. "భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను"

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ వర్క్ షాప్ లో నంబూరి వెంకట్రామరాజు




**కైకలూరు,జూన్ 28 (వార్తాప్రభ) :** ఈరోజు విజయవాడ నోవాటెల్ హోటల్ నందు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఫిషరీస్ అండ్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ ఫండ్ క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్, ఐఏఎస్ ఎం ఆర్ గోపాల్, జీఎం నాబార్డు. డాక్టర్ కుమార్ మిశ్రా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎన్ ఎఫ్ డి బి ప్రొఫెసర్ సుగుణ,ఓ ఎస్ డి ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ.ఫిషరీస్ కమిషనర్ రామ్ శంకర్ నాయక్,ఏపీఐఐసీ చైర్మన్ రామరాజ,విజయ రాజు, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ ఇ ఆర్ పి పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేపల రైతుల సంఘం అధ్యక్షులు నంబూరి వెంకటరామరాజు తాడినాడ బాబు ఆక్వా రైతుల సమస్యలపై మాట్లాడడం జరిగింది.మరియు చేపల రైతుల సంఘం సెక్రెటరీ బోసు రాజు మరియు సంస్థ సభ్యులు శేషగిరి రావు,వేణు రాజు,రామ్ బద్రి రాజు,సురేష్, మరియు రైతులు ఆక్వా సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యా మిత్ర స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసిన మండవల్లి ఎంపీపీ




**మండవల్లి,జూన్ 28 (వార్తాప్రభ) :** మండవల్లి ఎంపీపీ -2 స్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర స్టూడెంట్ కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ మెండ ఝాన్సీ సురేష్ బాబు, ముఖ్య నాయకులు ముళ్ళపూడి సత్తి బాబు, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దివంగత ఆర్ ఐజాక్ సేవలు ఆదర్శనీయం



**విజయవాడ పశ్చిమ,జూన్ 28 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి సభ్యులు అమరజీవి దివంగత కామ్రేడ్ ఆర్. ఐజాక్ సేవలు ఆదర్శనీయని పలువురు సీపీఐ నాయకులు కొనియాడారు. సీనియర్ సీపీఐ నాయకులు దివంగత ఆర్ ఐజాక్ 40 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక డివిజన్ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. ఈ సందర్భముగా డివిజన్ కార్యదర్శి ఆర్. మైకేల్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర కార్యదర్శి కామ్రేడ్ జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ ఆర్.ఐజాక్ సేవలు ఆదర్శనీయమన్నారు. చిట్టినగర్ టైనర్ మెమోరియల్ స్కూల్ అభివృధికి విశేషమైన కృషిచేశారు. ఈ ప్రాంత ప్రజా సమ్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి, సంఘవిద్రోహ శక్తులను పారదోలడానికి కామ్రేడ్ తమ్మిన పోతరాజు, కామ్రేడ్ ఉప్పలపాటి రామచంద్రరాజు ల నేతృత్వంలో వారు చేసిన కృషి నేటి తరం ఆదర్శముగా తీసుకోవడమే నిజమైన నివాళి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి,మాజీ కార్పొరేటర్ డి.వి.రమణబాబు, నగర సీనియర్ నాయకులు ఆర్. యాకోబు, స్థానిక పెద్దలు శ్యామ్యూల్ , టైనర్ మెమోరియల్ ప్రధాన స్కూల్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు నజీర్, డివిజన్ నాయకులు ఆర్. ప్రభుదాస్, జి.యేసు, పేరం వెంకటేశ్వర్లు, ఇరుగు రత్నశేఖర్, ఎస్.కె. అమీర్ , వి.రామారావు, ఎన్. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ ప్రశాంతి



**కిర్లంపూడి,జూన్ 28 (వార్తాప్రభ) :** సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలని గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి కాకినాడ జిల్లా గెద్దనాపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య అన్నారు.గెద్దనాపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా శనివారం బాధ్యతలు చేపట్టారు.సామాజిక బదిలిలో భాగంగా ద్రాక్షారామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గెద్దనాపల్లి రావడం జరిగిందని ఆమె తెలియజేశారు.వర్షాలు కురుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఏ వ్యాధి లక్షణాలు కనబడినా ఆరోగ్య కేంద్రాని రావాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు. దంత వైద్యాధికారిణి శైలజ మాట్లాడుతూ ప్రతి శనివారం దంత సంబంధించి రోగులకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు.డాక్టర్ అభిషేక్ శైలజ, సర్పంచ్ మొల్లేటి గంగాభవాని, గంగాధర్ పలువురు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు అభినందనలు తెలిపారు.

# మహాన్యూస్ ఛానల్ పై దాడి అప్రజాస్వామిక చర్య

- ఏ పి ఎమ్ పి ఏ రాష్ట్ర, విజయవాడ నగర నాయకులు ఖండన
- ఆటవిక జంతువులే సిగ్గుతో తలదించుకొనే ఘటన ఇది

**విజయవాడ పశ్చిమ,జూన్ 28 (వార్తాప్రభ) :** పచ్చి నిజాలను వెల్లడించినందుకు తట్టుకోలేక బి ఆర్ ఎస్ పార్టీ అధినేతలు, నాయకులు ఆటవిక జంతువులు జంతువులే సిగ్గుతో తలదించుకొనేలా రెచ్చిపోవడం చిగ్గు చేటని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ,విజయవాడ నగర నాయకులు శనివారం ఓ ప్రకటన లో ఖండించారు. హైదరాబాద్ లో శనివారం మహాన్యూస్ టెలివిజన్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై దాడిచేసి, ఆ సంస్థ జర్నలిస్టులపై భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన, నీతిమాలిన చర్య అని వీర్ల శ్రీరామ్ యాదవ్, శాఖమురి మల్లిఖార్జున రావు, , యేమినేని వెంకట రమణ, పసుపులేటి చైతన్య, తాళ్ళూరి అనిల్ కుమార్, గుర్రం శ్రీనివాసరావు, కోటా రాజా, ప్రశాంత్ కుమార్ తదితరులు తమ ప్రకటన లో ఖండించారు. పట్టపగలు బందిపోటు దొంగలు తరహాలో అందరూ చూస్తుండగా విద్రోహ మూకలు రెచ్చిపోయి ఛానల్లో విధినిర్వహణలో వున్న జర్నలిస్టులను బెదిరించడమే కాకుండా కంప్యూటర్ వంటి అనేక ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు కార్యాలయం ముందున్న వాహనాలను ధ్వంసం చేయడంపై ప్రజాస్వామ్యానికి భద్రత ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. దాడిచేసిన రౌడిమూకలు బిఆర్ఎస్, ఆ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కె.టి.ఆర్.కు అనుకూలంగా నినాదాలు చేయడాన్ని బట్టి ఈ దాడి వెనుక బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నేతల ప్రమేయం వున్నట్టు అర్ధం అవుతోందని ఇది ఉద్దేశ్యం పూర్వకంగా జరిగిందేనని ఏపీఎంపీఏ నాయకులు ఆరోపించారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో వున్న సమయంలో దుర్మార్గంగా చేసిన ఫోన్ ట్యాపింగనకు సంబంధించి మహాన్యూస్ చైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్ మారెళ్ల వంశీకృష్ణ వరుస కథనాలు ప్రసారం చేస్తున్న నేపధ్యంలో ఈ దాడులు జరిగాయన్నారు. వంశీ కృష్ణ కి ప్రభుత్వం రక్షణ కలించాలని వారు డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసి, ఇళ్లలో వుండే మహిళ మాటలను రికార్డు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వ్యాఖ్యానించారు. అత్యంత దారుణంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఫోన్ ట్యాపింగ్ అంశాలను కథనాలుగా ప్రసారం చేయడాన్ని సహించలేక బిఆర్ఎస్ మూకలు ఈ దాడులకు పాల్పడినట్టు అర్ధం అవుతోంది. జరిగిన దాడులపట్ల బిఆర్ఎస్, ఆ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కె.టి. రామారావు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఏపీఎంపీఏ నాయకులు డిమాండ్ చేశారు.

## ఏఎస్ పేట పీహెచ్సీలో ఎఫ్ఎన్ఓ ఆత్మహత్యా యత్నం



**అనుమసముద్రంపేట,జూన్ 28 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన ఏఎస్పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్ఓ గా పనిచేస్తున్న తోడేటి దొరసానమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.సంఘటనకు చెందిన వివరాలు ఎఫ్ఎన్ఓ సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేసింది.ఏఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ ఆమె భర్త గత కొంతకాలంగా తనను అన్ని విధాలుగా మానసికంగా వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేసింది.గతంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఐదు మంది జిల్లా అధికారులతో పీహెచ్సీలో రెండు దఫాలుగా విచారణలు చేపట్టారని అయితే సిబ్బంది రాసిచ్చిన వివరాలు సైతం స్టాఫ్ నర్స్ కు తెలుస్తుండడంతో మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక పీహెచ్సీలో మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేసింది.కావున జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఎఫ్ఎన్ఓ కోరారు.మాత్రలు మింగిన వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది విషయం తెలుసుకుని 108 వాహనం ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు హుటాహుటిన తరలించారు.ఈ విషయమై డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్న విషయానికి స్పందన కు వెళ్తుంటారని దాంతో తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు.ఈ మేరకు ఏ ఎస్ పేట ఎస్ఐ ఏ సైదులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎఫ్ఎంఓ దొరసానమ్మ నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పీజేఆర్ పేరును ఫ్లై ఓవర్ కు పెట్టడం అభినందనీయం

- ఈ ప్రాంత అభివృద్ధికి పీజేఆర్ ఎనలేని కృషి చేశారు
- నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 28 (వార్తాప్రభ) :** హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు అందిన సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు నామకరణం చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ అన్నారు. నా రాజకీయ గురువు, ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పిజేఆర్ ఎదిగారని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్కు పీ.జె.ఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మున్ముందు మరిన్ని గుర్తింపులు అందించాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా,ఆయన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.

## పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి మార్గదర్శి కేతినీడి మరణం పౌల్ట్రీ రంగానికి తీరని లోటు



**హనుమాన్ జంక్షన్,జూన్ 28 (వార్తాప్రభ) :** పౌల్ట్రీ పరిశ్రమ లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న వివాదరహితుడు, స్నేహశీలి కేతినీడి లక్ష్మీనారాయణ ( 78 ) బాబూరావు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు గొల్లపల్లి లో తన స్వగృహంలో ఆకస్మికంగా మరణించారు.పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. కళ్యాణ మండపాలు తెలియని 1984 వ సంవత్సరంలో హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లో దేశంలో పౌల్ట్రీ పరిశ్రమ గర్వించే విధంగా పౌల్ట్రీ ఫార్మర్స్ వెల్ఫేర్ సిండికేట్ హాల్ ను ఆయన హయాంలో నిర్మించారు. పౌల్ట్రీ రంగం పితామహులు డాక్టర్ బి. వి. రావు కు అత్యంత ప్రీతిపాత్రుడైన బాబూరావు పౌల్ట్రీ రంగంలో అనేక ఉన్నత చదువులు అధిరోహించారు. పౌల్ట్రీ పరిశ్రమ లో బ్రాండ్ అంబాసిడర్ గా, పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి మార్గదర్శి గా ఉన్న కేతినీడి మరణం ఈ ప్రాంత ప్రజలకు, పౌల్ట్రీ రంగానికి తీరని లోటు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్ అప్పనవీడు స్మశాన వాటిక లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆగిరిపల్లి లో గ్రోమోర్ ఎరువులు షాపు ప్రారంభం..

**ఆగిరిపల్లి,జూన్ 28 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, స్థానిక ఆగిరిపల్లి రామ మందిరం సమీపంలో నక్కన బోయిన శ్రీమన్నారాయణ కాంప్లెక్స్ లో నూతనంగా శనివారం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారిచే గ్రోమోర్ సెంటర్ నూతనంగా ఏర్పాటు చేశారు. రైతులకు నాణ్యత కలిగిన గ్రోమోర్ కంపెనీ పురుగు మందులు, ఎరువులు, గ్రోమోర్ పశువులు దాణ ప్రత్యేకమైన హోల్సేల్ రేట్లుకే అమ్మబడునని, రైతు నమ్మకమే మా ప్రధాన లక్ష్యం అని గ్రోమోర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎరువులను, పురుగు మందులు పశువులు దాణ,గ్రోమోర్ సెంటర్లో అన్ని వేళలు,అందుబాటులో ఉంటాయని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ డి. సాంబశివరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ కంట్రోల్ రవి, బ్రాంచ్ మేనేజర్ బి.సాయిరాం మాజీ ఎంపీటీసీ సభ్యులు నక్కన బోయిన శ్రీమన్నారాయణ మరియు మండలంలోని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## యాదవుల ఆత్మగౌరవ సభ కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాదవ కుల సంఘాలు నాయకులు సభ్యులు హాజరు అవ్వండి

– పిలుపునిచ్చిన బీసీ నేత భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, జూన్ 28 (వార్తాప్రభ) :** యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డి రాజారాం యాదవ్ అధ్యక్షతన సోమవారం జూన్ 30వ తేదీన ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న యాదవుల ఆత్మగౌరవ సభ కు రాష్ట్రవ్యాప్తంగా యాదవ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ జాతి డిమాండ్లను సాధించుకోవాలంటే మనమందరం కలిసికట్టుగా పోరాడాలని, ఇందుకు అందరూ ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని అన్నారు.

## పోలీస్ క్వార్టర్స్ పరిశీలించిన ఎంపీ మరియు పోలీస్ కమిషనర్



**విజయవాడ పశ్చిమ,జూన్ 28 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల పోలీస్ క్వార్టర్స్ ను ఎంపీ కేశినేని శివనాథ్ , విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తో కలిసి శనివారం పరిశీలించారు. శిధిలావస్థలో వున్న పోలీస్ క్వార్టర్స్ ను కూల్చివేసి వాహనాల పార్కింగ్ కి ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టాలని పోలీస్ కమిషనర్ కు ఎంపీ సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్ పోలీస్ క్వార్టర్స్ తిరిగి భవనాల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎ.డి.సి.పి గుణ్ణం రామకృష్ణ, ఎ.సి.పి దుర్గారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా రామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జూన్ 28 (వార్తాప్రభ) :** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి స్మ్రితి విక్రమ్ తన ప్రదర్శనలో పుష్పాంజలి,మయూర అలరిపు,శివ స్తుతి,అభంగ్,తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో నృత్య అకాడమీ ప్రత్యుష శిష్య బృందం చే కూచిపూడి నృత్యంశంలో స్వరపల్లవి,వినాయక కౌతం,ఇందరికి అభయములిచ్చు, భజమానస,రామాయణ శబ్దం, జయము జయము, జతిస్వరం, తిల్లాన అంశాలను శివాని,సాన్విత సాయి,సాత్విక, అనన్య సాయి,అపూర్తి,సాన్విక,శ్రీజీవిత,హంసిక, సహస్ర,ధ్రితి, నిత్య,నేహా, ఐశ్వర్య, హాసవిత, దుర్గ,హిమశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మంచి నీటి పంపులు బాగు చేయండి



**కోడూరు,జూన్ 28 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముందడుగు గ్రామం (11వ వార్డు) నందు మంచినీటి పంపులు బాగు చేయాలని గ్రామ వాసులు కోరుచున్నారు. గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ వారు వేసిన చేతిపంపులు పనిచేయడం లేదని, విషయాన్ని పంచాయతీ వారికి తెలియజేసిన స్పందించడం లేదని తెలుపు తున్నారు. పంపులు పనిచేయకపోవుట కారణంగా త్రాగునీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మంచి నీటి పంపులు బాగు చేయాలని కోరుతున్నారు.

## చెంచు రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించటం సిగ్గుచేటు

-వైసిపి ఎస్సి సెల్ నేత కన్నమాల శామ్యూల్



**పెనుగంచిప్రోలు, జూన్ 28 (వార్తాప్రభ) :** కారంచేడు ఘటనకు కారకుడైన దగ్గుబాటి చెంచురామయ్య మీకు ఆదర్శనీయుడా...? విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాదానం చెప్పాలనీ వైస్సార్సీపీ ఎస్ సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో 1985 జులై 17 న కారంచేడు గ్రామ మాదిగపల్లె పై విచక్షణ రహితంగా దాడిచేసి 6గురిని దారుణంగా నరికి ప్రాణాలు తీసి, ముగ్గురు మహిళలను చెరిచి, పదుల సంఖ్యలో మాదిగలను తీవ్రరక్త గాయాలుచేసి,నాటినుండి నేటికి రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా దళితులు మీద దాడి చేయించిన వ్యక్తి గా పేరు గడించిన దగ్గుబాటి చెంచు రామయ్య విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఒక విద్యాలయంలో ఆవిష్కరణ చేసి రాష్ట్ర ప్రజలకు దళితులకు మీ ఆదర్శాలను చెప్పకనే చెబుతున్నారా..? రాజ్యాంగ పదవుల్లో కొనసాగుతూ ఇలాంటి పనులు చేస్తూ సమాజానికి మీ కూటమి ప్రభుత్వం ఏమి నేర్పుతుందన్నారు.. దళితుల ద్రోహి అయిన దగ్గుపాటి. చెంచు రామయ్య విగ్రహం ఒక విద్యాలయం లో పెట్టి మంత్రి ఆవిష్కరణ చేయడం సిగ్గు చేటని ఆ విగ్రహాన్ని వెంటనే తొలగించాలని కన్నమాల శామ్యూల్ రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

## లక్షమంది కి ఉపాధి కల్పన లక్ష్యం: ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



**బాపట్ల, జూన్ 28 (వార్తాప్రభ) :** పేదవారిని పారిశ్రామికవేత్తలుగాను, లక్షాధికారులుగాను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చుటకు నైపుణ్యాభివృద్ధి సంస్థ లు ఎంతగానో ఉపయోగపడుతుందని, బాపట్ల పార్లమెంట్, లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. శనివారం బాపట్ల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎంపీ నిధుల ఫెసిలిటేషన్ సెంటర్లో జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 30 నైపుణ్య అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. ఇందుకుగాను ప్రతి ఎంపీడీవో ఆఫీసులో కౌన్సిలింగ్ సెంటర్, నైపుణ్య అభివృద్ధి శిక్షణా తరగతులు గదులు, శిక్షణ పూర్తి అయిన వారికి ఎమ్మెస్ ఎం ఈ సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణ సదుపాయాలని కలిపించుటకు ఒక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. భవన నిర్మాణానికి సుమారు 15 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని, యంత్ర సామాగ్రి కొనుటకు మరో 15 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. 30 సెంటర్లలో 900 కోట్లు